
# ఆ కార్యాలయంలో ఆ అధికారి స్టైలే వేరు




- తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఇష్టారాజ్యం
- ఎప్పుడు వస్తాడో తెలీదు... ఎప్పుడు వెళ్తాడో తెలీదు

10



10

# నలుగురు పేకాటరాయులు అరెస్ట్

- జూద క్రీడలపై కఠిన చర్యలు తప్పవు
- ఎస్సై పాదిలి వెంకన్న

DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 28-02-2026

డిడి9 వార్త, స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం,హైదరాబాద్





కీసర సర్కిల్-1 డిప్యూటీ కమిషనర్ వసంత

## కథ వెనుక కథలో

# కీలక మలుపు

"వడ్డించే వాడు మనవాడైతే గిన్నె నిండా పులుసే"అన్న చందాగా ఉంది తూంకుంట భారీ షెడ్డు అక్రమ నిర్మాణ పరిస్థితి. కథ కిచెన్ హోటల్ వెనుక భాగంలో చేపట్టినటువంటి భారీ షెడ్డు అక్రమ నిర్మాణం ప్రభుత్వ భూమిలో నాలా కబ్జా చేసి చేపడుతున్నారు అనే విషయం అక్కడ చిన్న పిల్లాడిని అడిగిన తెలిసిపోతుంది అయితే ఏం టౌన్ ప్లానింగ్ అధికారి అండదండలు పుష్కలంగా ఉండడంతో అక్రమ నిర్మాణానికి అడ్డే లేకుండా పోయింది.అందుకే అతి తక్కువ సమయలోనే టౌన్ ప్లానింగ్ అధికారి నేతృత్వంలో భారీ షెడ్డు అతి తక్కువ వ్యవధిలోనే పూర్తి కావొస్తుంది.అంతే కాదు ఇదే టౌన్ ప్లానింగ్ అధికారి ఆరు నెలల క్రితం ఇదే షెడ్డు అక్రమ నిర్మాణం అని రెవెన్యూ శాఖతో కలిసి కూల్చివేసేరు అదే టౌన్ ప్లానింగ్ అధికారి కనుసన్నల్లో కూల్చిన చోటే నిర్మాణాలు చేపట్టి షెడ్డు నిర్మాణం పూర్తి దశకు చేరుకోవడం కొసమెరుపు.

- అక్రమ నిర్మాణం వెనుక టౌన్ ప్లానింగ్ అధికారి?
- పూర్తి దశకు చేరుకున్న భారీ షెడ్డు అక్రమ నిర్మాణం
- నోటీసులు ఇచ్చేది ఆయనే... నేను ఉన్న చేసుకోమనేది ఆయనే..

### రంగంలోకి దిగిన డిప్యూటీ కమిషనర్ వసంత

- అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకుంటాం అని వెల్లడి
- భారీ షెడ్డు అక్రమ నిర్మాణానికి బ్రేక్ పడనుందా?
- గతంలో టౌన్ ప్లానింగ్ అధికారి నేతృత్వంలోనే కూల్చివేత
- ఇప్పుడు తన కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు
- ప్రభుత్వ భూమిలో నాలా కబ్జా చేసి నిర్మాణాలు

2


## రైతన్న కన్నీటి సొమ్ము ఏమైంది...?



- అకాల వర్షాలు, వడగండ్ల వానలతో పంటల నష్టం
- ఏడాది గడిచినా నష్టపరిహారం అందలేదు
- పంట నష్టం చెల్లిస్తా మన్నసిఎం హామీ ఏమైంది?

10

## దండకారణ్యం అడవుల్లో..



- దళకమాండర్ దారుణహత్య!
- లొంగిపోతానన్న దళకమాండర్ ను చంపిన దుర్ఘటన...
- సెంట్రల్ కమిటీ సభ్యుడు మిగ తాసబ్బులతో చంపించె..

4



## ఉద్యం రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు

జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ సిద్ధార్థ రెడ్డి

6



# కథ వెనుక కథలో కీలక మలుపు



"వడ్డించే వాడు మనవాడైతే గిన్నె నిండా పులుసే"అన్న చందాగా ఉంది తూంకుంట భారీ షెడ్డు అక్రమ నిర్మాణ పరిస్థితి. కథ కిచెన్ హోటల్ వెనుక భాగంలో చేపట్టినటువంటి భారీ షెడ్డు అక్రమ నిర్మాణం ప్రభుత్వ భూమిలో నాలా కబ్జా చేసి చేపడుతున్నారు అనే విషయం అక్కడ చిన్న పిల్లాడిని అడిగిన తెలిసిపోతుంది అయితే ఏం టౌన్ ప్లానింగ్ అధికారి అండదండలు పుష్కలంగా ఉండడంతో అక్రమ నిర్మాణానికి అడ్డే లేకుండా పోయింది.అందుకే అతి తక్కువ సమయలోనే టౌన్ ప్లానింగ్ అధికారి నేతృత్వంలో భారీ షెడ్డు అతి తక్కువ వ్యవధిలోనే పూర్తి కావొస్తుంది.అంతే కాదు ఇదే టౌన్ ప్లానింగ్ అధికారి ఆరు నెలల క్రితం ఇదే షెడ్డు అక్రమ నిర్మాణం అని రెవెన్యూ శాఖతో కలిసి కూల్చివేసేరు అదే టౌన్ ప్లానింగ్ అధికారి కనుసన్నల్లో కూల్చిన చోటే నిర్మాణాలు చేపట్టి షెడ్డు నిర్మాణం పూర్తి దశకు చేరుకోవడం కొసమెరుపు. అయితే కట్టడాలు శర వేగంగా సాగుతున్న నేపథ్యంలో శుక్రవారం జరుగుతున్న నిర్మాణ దృశ్యాలు కీసర సర్కిల్ నంబర్-1 డిసి వసంత దృష్టికి వచ్చాయి.దీంతో డిసి వసంత తక్షణమే చర్యలు చేపడుతున్నట్లు డిడి9 వార్త కి వెల్లడించారు

- **పట్టించుకోని మునిసిపల్ రెవిన్యూ అధికారులు**
- **కీసర సర్కిల్లో అక్రమా నిర్మాణాల కలకలం**
- **కూల్చిన చోటే నిర్మాణం.. అయిన చర్యలు శూన్యం**

**డిడి9 వార్త, స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం,హైదరాబాద్**



మేడ్చల్—మల్కాజ్‌గిరి జిల్లాలోని శామీర్ పేట మండలంలోని తూం కుంట వార్డ్ నంబర్ 300లో కొనసా గుతున్న భారీ షెడ్డు అక్రమ నిర్మాణ వ్యవహారం తాజాగా కీలక మలుపు తిరిగినట్లు కనిపిస్తోంది. ప్రభుత్వ భూ మి, నాలా ఆక్రమణ ఆరోపణల మధ్య శరవేగంగా సాగుతున్న నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారి ఆశీస్సులు పుష్కలంగా ఉండటంతో అక్రమా ర్కులకు ఎలా నిర్మాణాలు చేపట్టాలి? ఎంత తొందరగా చేపట్టాలి? రాత్రి పగ లు తేడా లేకుండా నిర్మాణాలు చేపడితే అతి తక్కువ వ్యవధిలో పూర్తి చెయ్యొచ్చు అని సరైన ప్రణాళిక రూపొందించినట్టు తెలుస్తుంది అందుకు ఇటుక పేర్చిన వెంటనే పెయింట్ కూడా వేసెయ్యడం ఇవి అన్ని కూడా ఈ పనులలో ఆరి తేరినా వారు ఉంటేనే ధ్యపడుతుందని అంటున్నారు నిపు ణులు... అయితే ఇక్కడ వరకు బాగానే మేనేజ్ చేసిన సదరు టౌన్ ప్లానింగ్ అధికారి తన నేతృత్వంలో రెవిన్యూ శాఖ తో కలిసి అక్రమ నిర్మాణ అని గతంలో కూల్చి వేయడంజరిగింది ఏమైందో ఏమో కానీ షెడ్డు ని మరల నిర్మాణాలు మొదలు పెట్టారు ఈ సారి ఎవరు వచ్చి అడిగిన టౌన్ ప్లానింగ్ అధికారి వివరణ హాస్యాస్పదంగా ఉండడం గమనార్హం అది ఏంటంటే "ఏమో సర్ నాకు తెలియదు" "నా దృష్టికి రాలేదు "ఇప్పు డే తెలిసింది"మా చైన్మెన్ పంపిస్తు న్న"అని చెప్తారే తప్ప అక్రమ నిర్మాణం కూల్చి వేయడం మాట దేవుడెరుగు కనీసం నిర్మాణాలు ఆపిన దాఖలాలు లేకపోవడంతోనే టౌన్ ప్లానింగ్ అధి కారి భారీ షెడ్డు అక్రమ్ నిర్మాణంలో పరోక్షంగా మద్దతు ఇస్తురన్నదే తేట తెల్లం అయ్యింది.అంతే కాదు గతంలో కూల్చి వేయడానికి కారణం కూడా అడిగినంత ఇవ్వకపోవడం వలనే అనే విమర్శలు కూడా ఉన్నాయి.అందుకే కా బోలు ఈ సారి భారీ స్థాయిలోనే బేరం కుదిరింది కనుక ఎన్ని ఆరోపణలు వచ్చిన ఐ డోంట్ కేర్ అంటూ అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్నారని ప్రాంత వాసులు వాపోతున్నారు.

## రంగంలోకి దిగిన డిసి వసంత

అక్రమ నిర్మాణాల నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ అధికారే కీలక సూత్రధారి అంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో ఇప్పటికే తూంకుంట భారీ షెడ్డు అక్రమ నిర్మాణం ప్రజావాణిలో పిర్యాదు చేయడం కలెక్టర్ దృష్టికి సైతం వెళ్లడం జరిగింది ఈ నేపథ్యంలో శుక్రవారం జరుగుతున్న అక్రమ నిర్మాణాల వ్యవహారం కళ్లకు కట్టినట్లుగా ఉన్న దృశ్యాలు డిప్యూటీ కమిషనర్ వసంత్ దృష్టికి వచ్చాయి.దీంతో డిసి తక్షణమే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## ఏది ఏమైనప్పటికీ ఇక నైనా భారీ షెడ్డు అక్రమ నిర్మాణానికి బ్రేక్ పడనుందా?

అక్రమంగా చేపట్టిన భారీ షెడ్డు గతంలో మాదిరిగా మరల కూల్చి వేసి అధికారులు వారి చిత్తశుద్ధిని నిరూ పించికోవాలని ప్రాంత వాసులు ముక్త కంఠంతో కోరుతున్నారు. అంతే కాదు ఈ విషయం పై మల్కాజ్ గిరి కమీషనర్ వినయ్ కృష్ణ రెడ్డి స్పందించాలని అక్రమంగా నిర్మించిన భారీ షెడ్డు ని కూల్చి వెయ్యా లని కోరుతున్నారు.అంతే కాదు అక్ర మార్కులకు చేదోడు వాదోడుగా ఉం టూ అక్రమ నిర్మాణాలకి తమ వంతు సహాయాన్ని అందిస్తూ,ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారి పై విచారణ చేపట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు



## అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి

# శ్రీకారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 27(డిడి 9 వార్త)**

ఈరోజు దమ్మపేట మండలం లో ఎమ్మెల్యే*జారె ఆదినారాయణ* పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు దమ్మపేట మండలంపూసుకుంట గ్రామంలో స్వయం సహాయక మహిళల కోసం కమ్యూనిటీ భవనం నిర్మాణానికి ప్రభుత్వ పాఠశాల (జీపిఎస్) కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆర్లపెంట గ్రామంలో స్వయం సహాయక సంఘాల కమ్యూనిటీ భవనం మరియు టీడబ్ల్యూపీఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు

పట్వారిగూడెం పంచాయతీ పరిధిలోని సుధాపల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు

రాచూరుపల్లి పంచాయతీ పరిధిలోని పాతలచ్చాపురం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు

జమేదార్ బంజర పంచాయతీ గుర్వాయిగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పంచాయితీసర్పంచులు , ఉప సర్పంచులు, అధికారులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు





# జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పై అవగాహన

- **వ్యవసాయ విస్తరణ అధికారి బి శశిధర్.**

**డిడి9వార్త / పెద్దపల్లి ఫిబ్రవరి 28:**

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బామ్లు నాయక్ తండ గ్రామంలో గ్రామ సర్పంచ్ అఖిల అంజి నాయక్ అధ్యక్షతన జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాదావత్ అఖిల అంజి నాయక్ మాట్లాడుతూ మన గ్రామ రైతులకు మన పంట పొలాలలో సేంద్రియ ఎరువులు వాడుకొని ఆర్గానిక్ పంటలను పండించాలని మనం వరి పొలాలు కావచ్చు ,మొక్క జొన్న,పతి కావచ్చు సరైన టైంలో వేసి సరైన సమయంలో పంటకు మందులు వాడాలని తెలిపారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారి ప్రజలకు జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పైన రైతులకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఏ పంట ఏ కాలంలో వేయాలో, ఏ పంటకు ఏ మందులు వాడాలో, మందులు ఏ సమయంలో వాడాలో రైతులకు అవగాహన కల్పించారు. అలాగే రైతులకు వ్యవసాయపరంగా ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిపై అవగాహన కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్చించిన అంశాలు బీజామృతం తయారీ, జీవామృతం కాశ యాల తయారీ,




సస్యరక్షణకై వేప నూనె వాడకం, అంతర పంటలు, రక్షక పంటలు, పచ్చి రొట్ట ఎరువులు, జీవన ఎరువులు, జీవ శిలీంద్ర నాశనలు, దేశవాలి జాతులైన గిర్, ఒంగోలు, సాహివాల్, ఆవుల పెంపకం పైన రైతులకు అవగాహన కల్పించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదావత్ అఖిల అంజి నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి బి శశిధర్, వార్డు సభ్యులు బాదావత్ యమున, ఇస్లావత్ రాజేష్,పంచాయతీ కార్యదర్శి అనిల్, గ్రామ రైతులు ,ప్రజలు, యువకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకలాపాలు

**వాజేడు ఫిబ్రవరి 27 (డిడి9 వార్త):**

ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని కాకర్లపూడి విక్రాంత్ పేర్కొన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలం పరిధిలోని ఏడ్జెర్లపల్లి గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు.



గ్రామాభివృద్ధి వేగవంతం కావాలంటే కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే పార్టీ ప్రధాన కర్తవ్యమని తెలిపారు. గత పాలనలో అభివృద్ధి పనులు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ప్రాంతీయ పార్టీలతో ప్రజలకు సరైన న్యాయం జరగలేదని, జాతీయ స్థాయిలో పనిచేసే పార్టీతోనే సమస్యలకు పరిష్కారం సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా ఏడ్జెర్లపల్లి గ్రామపంచాయతీ భవనం నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయిందని కార్యకర్తలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే భవనాన్ని పరిశీలించిన విక్రాంత్ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడగా, పనులు త్వరలో పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్ట దామోదర్, ఉప సర్పంచ్ గంప నరసింహారావు, బోరా శ్రీనివాసరెడ్డి, చెన్నం మోహన్రావు, చెన్నం శరబాబు, నాంపల్లి నరసింహారావు, రామెళ్ళ శ్రీను, గార వెంకట నరసయ్య, చెన్నం ప్రశాంత్, కొండ గొర్ల శ్రీను, కొండ గొర్ల వెంకటేష్, చెన్నం శేషు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## రావు & శ్రీ అక్షర స్కూల్లో మైనర్ విద్యార్థినిపై మానసిక వేధింపులు

- **వైస్ ప్రిన్సిపల్‌పై తీవ్ర ఆరోపణలు.**
- **తక్షణ చర్యల కోసం తల్లిదండ్రుల డిమాండ్.**

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 28:**

రావు & శ్రీ అక్షర స్కూల్‌లో వైస్ ప్రిన్సిపల్ ఒక మైనర్ విద్యార్థినిని మానసికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ ఎంఈఓ, డీఈఓ తదితర సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయబడింది. అయితే "సీబీఎస్‌ఈ క్యాంపస్‌కు ఇది వర్తించదు" అన్న విధంగా స్పందన రావడంతో, బాధిత కుటుంబ సభ్యులు జిల్లా బాలల సంరక్షణ విభాగానికి ఫిర్యాదు చేశారు.దీనిపై స్పందించిన జిల్లా బాలల సంరక్షణ శాఖ అధికారులు స్కూల్‌కు చేరుకుని విద్యార్థులతో ప్రత్యేకంగా విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వైస్ ప్రిన్సిపల్ తమపై మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని, అనుచితంగా ప్రవర్తిస్తున్నారని వెల్లడించినట్లు సమాచారం.ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి, చిన్నారులపై జరుగుతున్న ఈ చర్యలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత వ్యక్తులను వెంటనే స్కూల్ నుండి తొలగించాలని వారు కోరుతున్నారు.పిల్లల భద్రత, గౌరవం మరియు మానసిక ఆరోగ్యం కాపాడటం ప్రతి విద్యాసంస్థ యొక్క ప్రాథమిక బాధ్యత అని తల్లిదండ్రులు పేర్కొన్నారు.డి డబ్ల్యూ ఓ,ఆఫీసర్ వేణుగోపాల్ ఆదేశాల మేరకు,సి డి పి ఓ, అలేఖ్య పటేల్, సూపర్వైజర్లు షేరీన్, మమత, కనకరాజు విచారణలో పాల్గొన్నారు.

## తొర్రూరులో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మీడియా సమావేశం

**పాలకుర్తి ఫిబ్రవరి 27(డిడి 9 వార్త)**

తొర్రురు మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపొందిన BRS పార్టీ కౌన్సిలర్లను సన్మానించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు తొర్రూర్ పట్టణంలో వెయ్యి కోట్ల రూపాయల పనులు ఆపిన ఎమ్మెల్యే తొర్రూరు పట్టణాన్ని బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే చేసింది తప్ప కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదు ఓట్లకోసం ఏడ్చిన చరిత్ర వాళ్ళది నేను ఓట్లకోసం ఏడవలేదు నా కార్యకర్తల కష్టం దుర్మార్గం ఈ కాంగ్రెస్ పార్టీ వృధా చేసింది అని దుఃఖంతో కన్నీళ్లు పెట్టుకున్న కనీసం ఈ రెండున్నర ఏండ్లలో మీరు చేసిన అభివృద్ధి ఏంటో ఒక పోస్టర్ వేసుకోలేని స్థితి లో మీరు ఉండి మేం చేసి బాజాప్తా పోస్టర్ వేసుకున్నా దగ్గరికి వచ్చి మేమే అన్ని చేసాం అనటం ఎంతవరకు సమంజసం అధికార బలంతో గెలిసింది కాంగ్రెస్ పార్టీ ఎపీ కడియం కావ్య ఎక్స్ అఫీషియో ఓటు పై కోర్టులో కొట్లాడుతాం ప్రజలల్లో గెలిసింది బిఆర్ఎస్ పార్టీ లాటరీ ద్వారా మోసం చేసి గెలిచి చైర్మన్ అయిన కాంగ్రెస్ పార్టీకి త్వరలో కోర్టు ద్వారా బుద్ధి చెప్తాం



# సివిల్ సప్లైస్ డీఎంగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణవేణి

- **మర్యాదపూర్వకంగా కలిసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా సివిల్ సప్లైస్ డీఎంగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి కృష్ణవేణిని నేడు వారి కార్యాలయంలో ములుగు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బాధం ప్రవీణ్ పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలోని రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న మిల్లింగ్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని అధ్యక్షుడు బాధం ప్రవీణ్ కోరగా, దీనిపై డీఎం కృష్ణవేణి సానుకూలంగా స్పందించారు. అలాగే బార్ధాన్ (గన్నీ బ్యాగుల) లెక్కలు, ధాన్యం మిల్లింగ్‌కు సంబంధించిన పరిపాలనా సమస్యలు, చెల్లింపుల ఆలస్యం, రవాణా మరియు నిల్వకు సంబంధించిన ఇబ్బందులు సహా మిల్లర్లు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను వివరించారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డీఎం కృష్ణవేణి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాధం ప్రవీణ్‌తో పాటు అసోసియేషన్ సభ్యులు మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ సీతక్కను కలిసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో:**



పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సంజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం సచివాలయంలో మంత్రి సీతక్కకు పుష్ప గుచ్ఛం అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

సంజయ్ కుమార్ ను అభినందించిన మంత్రి సీతక్క

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేసి శాఖకు మంచి పేరు తీసుకురావాలని మంత్రి సీతక్క సూచించారు.

త్వరలో హెచ్చోడీలతో సమావేశమై బడ్జెట్ కసరత్తులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.



# ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలి

**మహాదేవపూర్ ఫిబ్రవరి 27 ( డిడి 9 వార్త )**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు త్వరగా మొదలు పెట్టాలని సర్పంచ్ వేల్పుల సరిత అన్నారు. భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామం లోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను సర్పంచ్ సరిత శుక్రవారం నాడు అందజేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు ఇళ్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, త్వరగా ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, కార్యదర్శి స్వాతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అనసూయమ్మ భౌతికకాయానికి
# నివాళులర్పించిన కాసాని నాగ శేష పద్మ

- **అనాథల పాలిట 'అమ్మ' అనసూయమ్మ ఇకలేరు.**
- **'అమ్మా సేవా సదన్' నిర్వాహకురాలి మృతిపై మిన్నంటిన రోదనలు**

**అశ్వారావుపేట: ఫిబ్రవరి 27(డిడి 9 వార్త)**

నిరాశ్రయులైన వందలాది మంది వృద్ధులకు నీడకల్పించి, వారి పాలిట కల్పవల్లిగా నిలిచిన 'అమ్మా సేవా సదన్' వృద్ధాశ్రమ నిర్వాహకురాలు కూరపాటి అనసూయ (75) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు.

**సేవా పథంలో అలుపెరగని ప్రస్థానం**

అనసూయమ్మ తన జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేశారు. దిక్కులేని వృద్ధులను అక్కున చేర్చుకుని, వారికి కావాల్సిన వసతి, భోజనం మరియు వైద్య సదుపాయాలను కల్పిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచారు. ఆమె మృతితో అమ్మా సేవా సదన్ ఆశ్రమవాసులు తమ కన్నతల్లిని



కోల్పోయామని కన్నీరుమున్నీరవుతున్నారు. ఆమె సేవలను గుర్తించిన పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు ఆమె మరణం సమాజానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అనసూయమ్మ మరణవార్త తెలియగానే కాసాని నాగ శేష పద్మ ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "అనసూయమ్మ కేవలం ఒక ఆశ్రమ నిర్వాహకురాలే కాదు, వందలాది మందికి తల్లి ప్రేమను పంచిన గొప్ప మాతృమూర్తి. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి" అని అన్నారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.





# దండకారణ్యం అడవుల్లో...

- **దళకమాండర్ దారుణహత్య!**
- **లొంగిపోతానన్న దళ కమాండర్ ను చంపిన దుర్ఘటన,,,**
- **సెంట్రల్ కమిటీ సభ్యుడు మిగతాసభ్యులతో చంపించె,,**
- **తుపాకులతో కాల్చి శవాన్ని అడవిలో పాతిపెట్టెను,,,**
- **పదిరోజులకు ఆచూకికోసం వెతికితె పాతిపెట్టినట్లు వెలుగులోకి,,,**
- **పోలీసులు మృతదేహన్ని వెలికితీసె,,,**
- **చత్తీష్ గడ్ ,,తెలంగాణా,,ఏపిలో సంచలనమైంది,,**
- **ఇటు నక్సల్స్ అగ్రనేతలను అటు పోలీసులనుకుదిపేసె,,**

**ఏటురునాగారం క్రైం డిడి9వార్త ఫిబ్రవరి 27**


తెలంగాణా రాష్టంసరిహద్దు అడవుల్లో దండకారణ్యం సమీపంలో దళకమాండర్ ను మావొయిస్టులు దారుణంగా హత్యచేసిన సంఘటన కలకలం రేపింది,,ఒకవైపున కేంద్రం తలపెట్టిన కగార్ క్లైమాక్స్ కు చేరుకుంది ఇంకా 30 రోజులె మిగిలింది అగ్రనేతలందరు లొంగుబాట పట్టారు అన్నివిధాలుగా అనుకూల వాతావరణంనెంకుంది తెలంగాణా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది, ఈక్రమంలొ ఉన్నట్టుండి ఒడిశాలొని అడవుల్లొ దారుణం జరిగింది, ఏరియాకమిటి మిలట్రీకమాండర్ తానులొంగిపోతున్నట్లు రాష్టకమిటి సబ్యుడిని కలిసి చెప్పగా లొంగిపోతె ఎట్లా ఉంటది వద్దని అడ్డుకున్నట్లు, ఈక్రమంలొ డెన్ వద్దకు కమాండర్ చేరుకుని బట్టలు సర్దుకుంటుంగ వెనుకవైపునుంచి వచ్చిన ఇద్దరుసబ్యులు కమాండర్ ముఖేష్ ను వెనుకకు చేతులుకట్టి సమీప అడవుల్లొకి తీసుకెల్లినట్లు సమాచారం స్కోరు అగ్రనాషకుడు మిగతా ఇద్దరితొ దారునంగా హత్తచేసి మతదేహన్ని గొయ్యితీసి అందులొ పాతిపెట్టి ఏమితేలవట్లుగా వెల్లిట్లు తెల్సింది ఈవిషయం వారంరోజుల దాకబయటకు పొక్కల్రుదు దళకమాండర్ కనుపించక పోవడంతొ దళంలొ సబ్యుల కు అనుమానం వచ్చిగాలించగా డెన్ వేసిన అడవిలొ గొయితీసినట్లు ఆనవాల్లు రక్తపు మడుగు గుర్తించారు ఈవిషయాన్ని పోలీసులకు తెలిపినట్లు సమాచారం జిల్లా ఎస్పి ఆదేశాలతొ పోలీసుబలగాలు అడవుల్లొ గాలింపుచేపట్టారు అడవిలొ గొయితీసిన ప్రాంతాన్ని గుర్తించి టవ్వగా అందులొ యునిపారమ్ తొ మృతిచెంది ఉన్న దళకమాండర్ మృతదేహన్ని బయటకు తీశారు ఈవిషయం కలకలం రేపింది సోషల్ మీడియలొ ఒడిశా, చత్తీష్ గడ్ ,,ఏ ఓ బి,,తెలంగాణాలొ సంచలనం



అయింది హొంగిపోయిన అగ్రనేతలను కలవరపెడుతుంది, మరొకవైపున పోలీసు అధికారులు దిగ్భాంతిని వ్యక్తంచేస్తున్నారు

**గాతకులను పట్టుకునె దిశగ అడవుల్లొ గాలింపు,,,!!**

దండకారణ్యంలొ అడవులను పోలీసులు చుట్టుముట్టినట్లు తెల్సింది,,గ్రెహౌండ్స్ బలగాలు మొహరించాయి దళకమాండర్ ను హతమార్చి గోతిలొ పాతిపెట్టిన సంగటనపై పోలీసులు మండిపడుతున్నారు,,లొంగిపోవాలని,,లేనిపక్షంలొ ఎన్ కౌంటర్ లొ ప్రాణాలు పొతాయని హెచ్చరించిన విషయం తెల్సిందె అయినప్పటికి ఒడిశా,,దండకారణ్యంలొ ఇంకా మావొయిస్టులు ఉండటంపై భద్రతాబలగాలు విరుచుకపడుతున్నాయి,,ఇప్పిటికె కర్రెగుట్టలు ఖాలీ అయ్యాయి, ఇకపోతె దండకారణ్యంపై దృష్టిపెట్టారు ఈక్రమంలొ దళకమాండర్ ను హతమార్చి పాతిపెట్టడం వెలుగులోకి రావడం సర్వత్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు




## ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ ఫలితాల్లో సత్తా చాటిన చిట్యాల.లిఖిత్ శ్రీ హర్ష..

**ఫిబ్రవరి 27 డిడి 9 వార్త వెంకటాపురం.**

జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా స్కాలర్‌షిప్ (NMMS) ఫలితాల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చిట్యాల లిఖిత్ శ్రీ హర్ష అద్భుత ప్రతిభ కనబరిచి స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు.ఈ స్కాలర్ షిప్ కు ఎంపిక అయిన చిట్యాల లిఖిత్ శ్రీహర్షను పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పలువురు లిఖిత్ శ్రీహర్షను అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివివి సత్యనారాయణ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..లిఖిత్ శ్రీ హర్ష మొదటి నుండి చదువులో ఎంతో చురుగ్గా ఉండేవారని,క్రమశిక్షణతో కూడిన కఠిన శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఇలాంటి విజయాలు సాధించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

ఈ విజయం సాధించిన లిఖిత్ సాయి హర్షను,అతనికి మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయ బృందాన్ని, వారి తల్లిదండ్రులను అభినందించారు.విద్యార్థి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో బి జయరాం,బి నాగమణి,సిహెచ్ఎస్ నరసింహారావు,రామకోటి తల్లిదండ్రులు చిట్యాల చక్రిరోజా తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర మంత్రి తుమ్మలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తొలి వెలుగు రఘు పై దమ్మపేట పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసిన దమ్మపేట కాంగ్రెస్ నాయకులు....

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 27(డిడి 9 వార్త)**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ తొలివెలుగు రఘు పై చర్యలు తీసుకోవాల్సిందిగా దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు ఈరోజు దమ్మపేట పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ కి ఫిర్యాదు చేశారు గత 40 సంవత్సరాల నుండి రాష్ట్ర జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారి జీవితం తెరిచిన పుస్తకం అని ఎప్పుడు అభివృద్ధి గురించి ఆలోచించే తుమ్మలపై రఘు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుపుతూ దమ్మపేట సబ్ ఇన్స్పెక్టర్ కి కాంగ్రెస్ నాయకులు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో దమ్మపేట సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సోయం. ప్రసాద్, మాజీ జడ్పిటిసి పైడి. వెంకటేశ్వరరావు, కొయ్యల. అచ్యుతరావు,అడపా.రాంబాబు, కాసాని.నాగప్రసాద్ ,ఎండి.వలీపాషా,యర్ర.వసంతరావు,ప్రభాకర్, మరియు అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.


## నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

- **నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్న పాయం.**

**మణుగూరు. ఫిబ్రవరి 27 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం, కూనవరం పంచాయతీ పరిధిలో నిర్మించబడిన ఇందిరమ్మ నూతన ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులు షేక్ యాకూబీ, ఎస్.కే.బి.బి., మర్రిశెట్టి



లక్ష్మీ, తిరుపతమ్మ కుటుంబాల నూతన గృహాల్లో గృహప్రవేశ పూజల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాల ద్వారా పేద కుటుంబాల సొంత ఇంటి కల సాకారమవుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి కుటుంబం సురక్షితమైన నివాసంలో ఆనందంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఆర్ఐ గోపి,హౌసింగ్ ఏఈ సంతోష్, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, కూనవరం సర్పంచ్ ఏనిక శ్వేత,ఉప సర్పంచ్ కోటుం మనోజ్, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు శ్వేతన్, మానస, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి, పోలమూరి రాజు,జీవి, మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, వేముల స్వరూప, కనకలక్ష్మీ, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం గ్రామంలో వాడబలిజల సమావేశం

**వాజేడు ఫిబ్రవరి 27 (డిడి9వార్త ):**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో వాడబలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గగ్గూరి రమణయ్య ఆధ్వర్యంలో సుమారు 100 మందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం రమణయ్య మామిడి తోటలో జరిగింది.

వెంకటాపురం మండలం బీసీ మర్రిగూడెం గ్రామం నుంచి మొక్కజొన్న పనికి వచ్చిన వాడబలిజలతో కులంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీసీ మర్రిగూడెం గ్రామస్తులు తమ గ్రామంలో కూడా ఇలాంటి సమావేశం నిర్వహించాలని కోరగా, ఆ విషయాన్నిరాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లారు.

సమావేశంలో మాట్లాడిన రమణయ్య,



వాడబలిజలు ఇంకా అనేక రంగాల్లో వెనుకబడి ఉన్నారని, ముఖ్యంగా విద్య ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి కుటుంబం తమ పిల్లలకు తప్పనిసరిగా చదువు అందించాలని సూచించారు. అలాగే లైసెన్సులు, బీసీ లోన్లు వంటి అంశాలపై వివరించారు. ఐక్యతతో ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చని, అన్ని రంగాల్లో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. త్వరలో రాష్ట్ర కమిటీతో కలిసి బీసీ మర్రిగూడెం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.


ఈ సమావేశంలో రాష్ట్ర యూత్ అధ్యక్షుడు బొల్లె ఆదినారాయణ, ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు గార తిరుపతి, వాజేడు మండల అధ్యక్షుడు నాగార్జున, వాజేడు మండల ఉపాధ్యక్షుడు తోనూరు రఘుబాబు, అయ్యవారిపేట గ్రామ అధ్యక్షుడు తోట సమ్మయ్య, రాంపురం గ్రామ యువ నాయకుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు. ఫిబ్రవరి 27 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని అరుంధతి నగర్‌లో సుమారు ₹ 60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబడుతున్న ఓ హెచ్ఎస్ఆర్ (OHSR) వాటర్ ట్యాంకు నిర్మాణ పనులను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం నాడు పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని సమీక్షించిన ఎమ్మెల్యే నిర్మాణం నాణ్యతతో మరియు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ వాటర్ ట్యాంకు నిర్మాణంతో ప్రాంత ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏఈ లక్ష్మీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరుంధతి, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, సంతసింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, వార్డు సభ్యులు మానస, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# జనగామపట్టణాభివృద్ధికి పార్టీలకు అతీతంగా ముందుంటా...

**జనగామ ఫిబ్రవరి27(డిడి9) వార్త**

జనగామ పట్టణాభివృద్ధికి పార్టీలకు అతీతంగా తోడ్పాటు అందిస్తానని స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు శుక్రవారం జనగామ మున్సిపల్ కౌన్సిల్ బాధ్యతలు మున్సిపల్ చైర్ పర్సన్ గా కడకంచి బాలమణి శ్రీనివాస్ చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. జనగామ మున్సిపాలిటీ రాష్ట్రంలో పురాతనమైన మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధిలో జరగవలసిన అభివృద్ధి జరగలేదని అన్నారు. ఈ నూతన కౌన్సిల్ పట్టణ అభివృద్ధికి పార్టీలకతీతంగా అభివృద్ధిలో తోడ్పాటు అందించాలని అందుకోసం అత్యధిక నిధులు తీసుకువచ్చేందుకు అవసరమైతే ప్రభుత్వం మంత్రులతో మాట్లాడి పట్టణ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.

కౌన్సిల్లో కౌన్సిలర్లు ప్రతి వార్డు అభివృద్ధి కోసం తోడ్పాటు ఇస్తామని తెలిపారు. ఈ తొలి సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జనగామ పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ జనగామ ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ సహకారం కేంద్ర నిధులతో అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ చైర్మన్ పదవి అనేది బాధ్యతగా ప్రజలు ఇచ్చిన వరంగా ప్రజలకు సేవ చేయడమే నా ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. పార్టీలకతీతంగా ప్రతి కౌన్సిలర్ జనగామ పట్టణ అభివృద్ధికి తారతమ్య భేదాలు లేకుండా పట్టణ అభివృద్ధికి పాటుపడేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పర్వతాలు..

1 వ వార్డు: సజ్జ దుర్గాప్రసాద్
2 వ వార్డు: రామగల విజయ్
3 వ వార్డు: బూడిద జ్యోతి (
4 వ వార్డు: మంత్రి సుమలత
5 వ వార్డు: మిద్దెపాక భాస్కర్
6 వ వార్డు: బుక్క భరద్వాజ్
7 వ వార్డు: సాజిద్ కమర్
8 వ వార్డు: సందుపట్ల మంజుల
9 వ వార్డు: గుడిగంటి వెన్నెల
10 వ వార్డు: నేరేటి రజిని
11వ వార్డు: ఎనగందుల అనూష
12వ వార్డు: వంగ ఉమా
13 వ వార్డు: పానుగంటి సువార్త
15 వ వార్డు: మారబోయిన పాండు
16: కడమంచి సుశీల రమేష్
18 వ వార్డు: గోపగాని సుగుణాకర్
19 వ వార్డు: దోర్నాల అనిత
20 వ వార్డు: దామెర రాజు
21 వ వార్డు: మామిడాల రజిత
24 వ వార్డు: గంగరబోయిన
25 వ వార్డు: పాముకుంట్ల ప్రసాద్
26 వ వార్డు: చేవెళ్లి మధు
28 వ వార్డు: మహమ్మద్ సమ్మద్
30 వ వార్డు: నరసింహారెడ్డి లోకమంతా రెడ్డి

# వరంగల్‌లో నిర్మిస్తున్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

**జనగామ ఫిబ్రవరి 27 (డిడి 9 వార్త )**

వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సత్య శారద గారితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య శుక్రవారం పరిశీలించారు.

అనంతరం ఆసుపత్రి అభివృద్ధి పనులపై MGM సూపరింటెండెంట్, ఎల్ & టీ అధికారులు, ఆర్ & బీ, విద్యుత్ శాఖ, జీడబ్ల్యూఎంసీ, ఫైర్ శాఖ అధికారులతో ఎంపీ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఆసుపత్రి నిర్మాణ పురోగతిని అధికారులు ఎంపీకి వివరించారు.

ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ,.. వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్నారని తెలిపారు. త్వరలో పనులు పూర్తి చేసి, ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో



ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, రోగులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు..

ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ త్వరలోనే అందుబాటులోకి రానుందని తెలిపారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా నిలిచే ఈ ఆసుపత్రి ద్వారా వరంగల్‌తో పాటు పలు జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. త్వరలోనే ఓపీ, ఐపీ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. ఆసుపత్రికి సరిపడ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, పారా మెడికల్ సిబ్బంది సేవలందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్వయంగా 24 అంతస్తుల భవనంలోని అన్ని ఫ్లోర్‌లలో తిరిగి జరుగుతున్న పనులను పరిశీలించారు.

ప్రధానంగా ఎమర్జెన్సీ సేవలు, 16 అంతస్తుల్లో ఏర్పాటు చేస్తున్న బెడ్లకు ఆక్సిజన్ లైన్లు, ఫైర్ సేఫ్టీ వ్యవస్థ, సెంట్రల్ ఏసీ లైన్, విద్యుత్ సరఫరా, నీటి పైప్‌లైన్ కనెక్షన్లు, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ కోసం ప్రత్యేక బంకర్లు, ఔట్ పేషెంట్ డిపార్ట్‌మెంట్ సేవలు, ఆడిటోరియం, ఆపరేషన్ థియేటర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పూర్తిస్థాయిలో ప్రారంభమైతే ఉత్తర తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు వరంగల్‌లోనే అందుబాటులోకి రానున్నాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్&బి SE రాఘవరెడ్డి, ఆర్ & బి EE రాజేందర్, L&T ప్రాజెక్టు మేనేజర్ శ్రవణ్ కుమార్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీశ్ చంద్రారెడ్డి, RMO అశ్విన్ కుమార్, జిల్లా ఫైర్ అధికారి శ్రీధర్ రెడ్డి, NPDCL SE గీతం రెడ్డి, ఆర్ & బి E E ఎలక్ట్రికల్ నర్సయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మున్సిపల్ కార్పొరేషన్ రవికుమార్, MRO శ్రీకాంత్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యం రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు

- **ఉద్యం రిజిస్ట్రేషన్ ప అవగాహన సదస్సు**
- **ఉద్యం రిజిస్ట్రేషన్ తప్పనిసరి**
- **జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ సిద్ధార్థ రెడ్డి**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఉద్యం రిజిస్ట్రేషన్ పై అందరికీ అవగాహన ఉండాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ సిద్ధార్థ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఉద్యం రిజిస్ట్రేషన్ పై ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించిన జరిగింది. ఈ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ సిద్ధార్థ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడుతూ యువత వ్యాపార రంగాలపై ఆసక్తి ఉన్న వారు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించాలను కునేవారు ఉద్యమం రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని ఈ సందర్భంగా నే రిజిస్ట్రేషన్ పై ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రుణాలు పొందాలంటే ఉద్యం పోర్టల్ లో రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకుని ఉండాలని అన్నారు. సదస్సులో ఉద్యం రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యత, ఎలిజిబిలిటీ ప్రమాణాలు, ఆన్‌లైన్ అప్లై చేసే విధానం, లాభాలు (లోన్లు, సబ్సిడీలు, ప్రాధాన్యత టెండర్లు మొదలైనవి) గురించి వివరంగా వివరించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా చిన్న వ్యాపారాలు ప్రభుత్వం నుంచి సమగ్ర సాయం పొందడం, బ్యాంకు లోన్లు, సబ్సిడీలు, టెండర్‌లలో ప్రాధాన్యత వంటి ప్రయోజనాల కోసం సరైన దశలో ఉద్యం రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకునేలా సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఈ డి సి మేనేజర్ విక్రమ్, అసిస్టెంట్ మేనేజర్ భుక్య శ్రీకాంత్, రిసోర్స్ పర్సన్ వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ రామేందర్, మహిళా సంఘాల సభ్యులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# విధుల్లో ఉన్న మహిళా రైల్వే ఉద్యోగిపై గుర్తు తెలియని వ్యక్తి దాడి

**బోనకల్,ఫిబ్రవరి 27,(డీడీ9 వార్త):**

బోనకల్లు రైల్వే స్టేషన్‌లో బుధవారం రాత్రి విధుల్లో ఉన్న మహిళా పాయింట్స్ మెన్ మోర్ల నిరోషాపై గుర్తు తెలియని సైకో దాడికి పాల్పడ్డాడు.ఈ ఘటనలో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.నిరోషా బుధవారం రాత్రి స్టేషన్‌లో రెండో ప్లాట్ఫామ్పై నైట్ డ్యూటీ చేస్తోంది.అక్కడ చీకటిగా ఉండడంతో ఓదుండగుడు ఆమెపై ఒక్కసారిగా గ్రానైట్ రాయితో దాడి చేశాడు.తలకు తీవ్రగాయాలు కావడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలిపోయారు.విషయం తెలుసుకున్న తోటి సిబ్బంది ఆమెను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.నిందితుడి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.

# కుమ్మెరలో పసిపాపని కాలుతో తన్ని చంపిన పెత్తందారులని అరెస్టు చేయాలి గోపి రజక

**జనగామ ఫిబ్రవరి 27(డిడి 9 వార్త )**

బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందించిన రాష్ట్ర రజక సంఘాలు. మినిస్టర్ క్వాటర్స్ నందు ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామంలో రజక, దళిత కుటుంబం అగ్రకులాలు .రెండు నెలల పసిపాపను కాలుతో తన్ని చంపిన ఘటన పైన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈనెల 18వ తేదీన మల్లన్న జాతర సందర్భంగా, దేవుడినీ దర్శనం చేసుకుంటున్న సందర్భంగా అగ్రకుల పెత్తందారులు దాడి చేసి, పది రోజులు కావస్తున్న, ప్రభుత్వ అధికారులు పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర రజక బృందం మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు,. ఈ విషయంపై స్పందించి బాధితులకు న్యాయం చేయాలని మంత్రి ని కోరగా మంత్రి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకపోతాన్నని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో,, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య, రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపల్లి రాజశేఖర్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి



రజక, RVS సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పద్దాపురం భాస్కర్,

# అగ్రకుల ఆధిపత్యానికి అంతం లేదా?

- **ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యాశం రమేష్..**

**ఫిబ్రవరి 27 డిడి 9 వార్త వెంకటాపురం.**

కుమ్మరలో ఈనెల 18 చోటు చేసుకున్న ఘటన గురించి యాషం రమేష్ మాట్లాడుతూ..

మానవత్వం మంటగలిసింది అని అగ్రకులోన్మాదం అప్పుడే లోకం చూస్తున్న రెండునెలల పసికందు ప్రాణం తీసింది. నాగర్‌కర్నూల్ లోని కుమ్మెరలో చోటుచేసుకున్న ఈ ఘటన భూస్వామ్య పోకడను, దానిలోని రక్షసత్వాన్ని తట్టిలేపింది అని అయినప్పటికీ ప్రభుత్వం గానీ, అధికార యంత్రాంగం గానీ స్పందించలేదు. మాది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లాలో జరిగిన ఈ దారుణంపై ఇంతవరకు పట్టించుకోలేదు. కారణం, అగ్రవర్ణ, పెత్తందారి మూలాలేనా? గ్రామంలో ఇంత వివక్ష రాజ్యమేలుతున్నా ఎవరూ ప్రశ్నించకపోవడం బాధాకరం అని ఆయన అన్నారు.



దీన్నిబట్టి చట్టం ఉన్నవారికి చుట్టం వలే మారుతుందన్న మాటలకు ప్రత్యక్ష రూపం. ఈ దాడిలో ఎనిమిది మంది పాల్గొంటే ముగ్గురిని మాత్రమే అరెస్టు చేశారు. మిగతావారు ఎక్కడీ వీరంతా స్థానిక ఎమ్మెల్యే బంధువులు, అనుచరులు కావడంతోనే ఈ కేసులో నుంచి వారిని తప్పిస్తున్నట్టు తెలుస్తోంది. వెంటనే దీనిపై విచారణ వేగవంతం చేసి, మిగిలినవారిని కూడ అరెస్టు చేయాలి. బాధితులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం స్పందించాలి. గ్రామంలో కులవివక్ష పునరావృతం కాకుండా అవగాహనా కార్యక్రమాలు, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలి. ఇంతటితో ఈ సమస్య పరిష్కారం కాదు, అంతకన్నా ముందు అగ్రకులాల ఆధిపత్యం, వారి భూస్వామ్యం నశించే విధంగా చర్యలు తీసుకోవాలి. బడిలో, గుడిలో కూడా సమానత్వంపై చర్చ చేసి, అందరూ సమానమనే భావన తీసుకురావాలి. ఇది ప్రస్తుత పరిస్థితిలో చాలా అవసరంఅని, అధికార, ప్రతిపక్షాలు చిన్నారి కుటుంబానికి న్యాయం జరిగేవరకూ పోరాడాలి. కనీసం నిలువ నీడలేని వారికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలి. ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. జాతరలో ధర్మకర్తల పేరుతో చెలరేగుతున్న అగ్రకులాల ఆధిపత్యానికి చెక్‌పెట్టాలి. వారిని ధర్మకర్తల నంచి తొలగించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతంం కాకుండా ప్రభుత్వం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే ప్రజాఉద్యమాలతో సర్కార్ దిగొచ్చేలా ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాసం మహేష్ మాదిగ చెన్నం ఎల్లయ్య మాదిగ తిప్పనపల్లి వెంకటేష్ మాదిగ చెన్నం గౌతం మాదిగ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడకుండా పేదలకు ఆసరాగా సీఎం రిలీఫ్ ఫండ్ - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి ఫిబ్రవరి 27(డిడి 9 వార్త)**

రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి విచ్చేసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 61 మంది లబ్ధిదారులకు కలిపి రూ. 38,50,000/ విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే గారు పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు మరియు అత్యవసర వైద్య చికిత్సల కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయుక్తమవుతుందని వారు తెలిపారు ప్రజల కష్టకాలంలో అండగా నిలవడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా కుంగిపోకుండా ఉండేందుకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సమయానుకూలంగా సహాయం అందేలా అధికారులు చురుకుగా పనిచేయాలని వారు సూచించారు లబ్ధిదారులు తమకు అందిన సహాయానికి ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పార్టీ నాయకులు, మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# పేద కుటుంబాల పెండ్లిళ్లకు అండగా కళ్యాణలక్ష్మి – షాది ముబారక్

**పాలకుర్తి ఫిబ్రవరి 27(డిడి 9 వార్త)**




రాయపర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి - షాది ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి గారు విచ్చేసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు రాయపర్తి మండలంలోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 66 మంది లబ్ధిదారులకు కలిపి రూ. 66,07,656/ మొత్తాన్ని ఎమ్మెల్యే గారు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడమే కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆడపిల్లల వివాహ సమయంలో కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా లబ్ధి చేకూరేలా అధికారులు కృషి చేయాలని వారు సూచించారు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, పేద ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# జయ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ, ఫిబ్రవరి27( డిడి9) వార్త**

జనగామ జిల్లా కేంద్రంలో జయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.శుక్రవారం జనగామ పట్టణ పరిధిలోని హన్మకొండ రహదారిలో దేవి థియేటర్ ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై, హాస్పిటల్ డాక్టర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు ఉండేలా నూతన హాస్పిటల్ ఏర్పాటు కావడం హర్షణీయమన్నారు. ప్రత్యేకంగా జనగామ జిల్లా ప్రాంత ప్రజలకు అత్యవసర సమయంలో త్వరితగతిన వైద్యం అందేలా జయ హాస్పటల్ ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక యువతకి ఉద్యోగావకాశాలు కల్పిస్తూ, సేవా దృక్పథంతో పనిచేయాలన్నారు.

జయ హాస్పటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్లు మాట్లాడుతూ హాస్పిటల్లో 24 గంటలు అత్యవసర సేవలు, జనరల్ మెడిసిన్, ఆర్థో, గైనకాలజీ, పీడియాట్రిక్స్ వంటి విభాగాల్లో సేవలు అందించనున్నట్లు తెలిపారు. అధునాతన టెక్నాలజీ, అనుభవజ్ఞులైన వైద్యుల సహకారంతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు తాము సిద్ధమని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ, విశ్వసనీయ సేవలతో జయ హాస్పటల్ ప్రజలలో విశ్వాసం పొందేలా పనిచేస్తుందని తెలిపారు. ప్రజల సహకారంతో ఈ ఆసుపత్రిని ఈ ప్రాంతంలో ప్రముఖ వైద్య సంస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించామని హాస్పటల్ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం భాస్కర్,కల్లూరి సతీశ్,మహేశ్వరం శ్రీనివాస్, బిట్ల శ్రీనివాస్, బాల్నీ రాజు, చిన్న పాల్గొన్నారు.




# ఎల్లంల గ్రామ సర్పంచ్ సతీష్‌కు శిక్షణ ముగింపు సర్టిఫికెట్ ప్రదానం

**జనగామ ఫిబ్రవరి 27 (డిడి9 వార్త )**
**బ్యూరో**

ఎల్లంల గ్రామ సర్పంచ్ దేవునూరి సతీష్ కి అధికారులు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారుల చేతుల మీదుగా ఆయనకు శిక్షణ ముగింపు సర్టిఫికెట్ అందజేయబడింది. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన మరియు ప్రజాసేవలో మెరుగైన సేవలందించేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల అభ్యున్నతే తన లక్ష్యమని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గురైన జర్నలిస్ట్ చిటుకుల ఆంజనేయులు పరామర్శిం చిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.

**జనగామ ఫిబ్రవరి27(డిడి9) వార్త**

జనగామ ఇటీవల లింగాల గణపురం మండలం వడిచర్ల మరియు కొత్తపల్లి గ్రామం మధ్యలో బైక్ పై వెళ్తున్న జర్నలిస్ట్ చిటుకుల ఆంజనేయులు అతివేగంతో పరిగెడుతున్న ఆటో ఢీకొనడంతో తీవ్ర గాయాలు కావడంతో జనగామ జిల్లా కేంద్రంలోని ఎస్ ఎస్ కె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ ఆంజనేయులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. దిగులు పడొద్దు మెడికల్ సంబంధించిన ఐదు లక్షల వరకు బిల్లులు ఏమైనా ఉన్నప్పటికీ ప్రభుత్వం ద్వారా వాటి చెల్లించే విధంగా సహాయపడుతానని ఆయన తెలిపారు. అంతేకాకుండా హాస్పటల్ సంబంధించిన డాక్టర్లతో ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తీసిన ఎక్స్రేలను డాక్టర్లు ఎంపీ గారికి చూపించారు. క్షుణ్ణంగా పరిశీలించారు. ఎంపి గారు మాట్లాడుతు, ప్రభుత్వం ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## రాహుల్ విజ్ఞాన్ లో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం

**చర్ల, ఫిబ్రవరి 27(డిడి 9 వార్త)**

రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో శుక్రవారం కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) 141 బెటాలియన్ నిర్వహించిన సివిక్ యాక్షన్ ప్రోగ్రాం లో భాగంగా కమాండెంట్ రితీష్ కుమార్ ఠాకూర్ ఆదేశాల మేరకు

ఇన్స్పెక్టర్ మనీష్ కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ హై స్కూల్ విద్యార్థులకు ఫినాయిల్ తయారీ శిక్షణా కార్యక్రమాన్ని కళాభవన్ లో నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అతి తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఫినాయిల్ తయారీ విధానాన్ని నిపుణులు విద్యార్థులకు వివరించారు. వైట్ ఫినాయిల్ తయారీకి కావాల్సిన రసాయనాలను నాణ్యతను పెంచే పద్ధతులు మార్కెటింగ్ నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం సీఆర్పీఎఫ్ అధికారులు మాట్లాడుతూ






సీఆర్పీఎఫ్ కేవలం భద్రతకే పరిమితం కాకుండా, ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికై ఇలాంటి సివిక్ యాక్షన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుందని తెలిపారు. రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వారు ఈ శిక్షణ కార్యక్రమానికి సహకారమందించిన పాఠశాల ప్రిన్సిపాల్ వర్మరాజుకు ధన్యవాదములు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ అధికారులు, శిక్షకులు శంకర రావు, రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం డైరెక్టర్ కొసరాజు హరిచరణ్, ఉపాధ్యాయులు బిట్రగుంట క్రాంతి కుమార్, ఎస్కే ఉస్మాన్, శెట్టి సునీత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి పాత్రలు వాడాలి

**మహాదేవపూర్ ఫిబ్రవరి 27 ( డిడి 9వార్త )**

పర్యావరణ పరిరక్షణ తో పాటు, ఆరోగ్య రక్షణ కోసం మట్టి పాత్రలను వాడాలని జిల్లా సైన్స్ అధికారి స్వామి, బయోసైన్స్ ఫోరమ్ జిల్లా ఇంచార్జ్ ప్రభాకర్ రెడ్డి లు అన్నారు.

నేషనల్ గ్రీన్ కార్ప్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకల్ని మహాదేవపూర్ బాలుర పాఠశాలలో శుక్రవారం నాడు మట్టి కుండల తయారి వర్క్ షాప్ తో ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమ్మరి వారితో కుండల తయారీ విధానాన్ని విద్యార్థులకు స్వయంగా చూపించారు. విద్యార్థులు సారే (చక్రం) తిరిగే విధానాన్ని , కుండలు ఏ విధంగా తయారవుతున్నాయో స్వయంగా చూసి తెలుసుకోవడం జరిగింది .

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా సైన్స్ అధికారి స్వామి మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైనటువంటి మట్టిపాత్రలు వాడాలని తెలిపారు. ప్రాచీన కాలంలో ఇంట్లో మట్టితో తయారు చేసిన వంట పాత్రలు, నీటిని నిలువ చేసే




పాత్రలు , ధాన్యాన్ని నిల్వచేసే కాగులు పేర్పులు మొదలగు మట్టిపాత్రలు ఉపయోగించే వారని తెలిపారు. దీనివల్ల ప్రజలందరికీ మంచి ఆరోగ్యంతో పాటు కుటీర పరిశ్రమలు బలపడేవని తెలిపారు. నేటి సమాజంలో ఈ మట్టి పాత్రలన్నీ కనుమరుగై పోయి అల్యూమినియం, స్టీలు ఇత్తడి పాత్రలు వాడుతున్నారని దీని వల్ల ఆ పాత్రలు కరిగి నరాల సంబంధిత వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా పాత రోజుల్లో వాడినటువంటి మట్టి పాత్రలు వాడాలని కుమ్మరి వాళ్లకు ఉపాధి కల్పించాలని తెలియజేయడం జరిగింది. నిరాధరణకు గురౌతున్న ఎకో ఫ్రెండ్లీ చేతి వృత్తులను బలోపేతం చేసే దిశగా చేసిన చిన్న ప్రయత్నం అన్నారు. కుండల తయారీ, వాడకం ఇప్పుడున్న విద్యార్థులకు దాదాపు తెలియదని, వీరికి ప్రత్యక్ష అనుభూతితో కూడిన అవగాహన కల్పించే చిన్న ప్రయత్నమే మట్టి కుండల తయారి వర్క్ షాప్ అని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత అని ప్రతి ఒక్కరం ప్రకృతిని కాపాడాలని మరో ముఖ్య అతిథి, గ్రామ సర్పంచ్ హసీనా బానో చెప్పారు.ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న కుమ్మరులు పోతుగంటి రాములు, పెద్దపల్లి మల్లయ్య, పెద్దపల్లి మధునయ్య, గణపురం రాజులు కుమ్మరి సారె తెచ్చి దానిపై కుండలు, గురుగులు, రొట్టె పెంకలు కూరగుండిలు చేస్తుంటే విద్యార్థులు ఆసక్తితో తిలకించారు. వర్క్ షాప్ లో ఉప సర్పంచ్ శ్రీమతి శ్రీజ, బాలికల పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సరిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. కళ్యాణి, ఉర్దూ పాఠశాల హెచ్ ఏం యాస్మిన్ కుమ్మరి వాళ్ళను లు శాలువాలతో సన్మానం చేశారు. ఈ వర్క్ షాప్ లో ఈ క్యాంపస్ లోని వివిధ పాఠశాలల సైన్స్ టీచర్స్ తిరుపతి రెడ్డి, వసుధప్రియ, లీలారాణి,పలు పాఠశాలల ఉపాధ్యాయులు రాజయ్య, సమ్మయ్య, కోటేశ్వర్, అనిత, కవిత, షాజహా బేగం, శ్రీనివాస్, హోలీ పాషా, ఆజ్మత్ పాషా, రజిత, పీడీ పూర్ణిమ, సర్వర్ సుల్తానా, మూర్తి, శంకర్, సాంబయ్య లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ఆరోగ్యంగా ఉండాలి

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి ఫిబ్రవరి 27 ( డిడి 9 వార్త )**

ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.

శుక్రవారం నాడు ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించా రు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది నిరంతరం ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తుంటారని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా రక్తపోటు, షుగర్, హీమోగ్లోబిన్, బరువు, తదితర సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

ఈ పరీక్షల ద్వారా ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి వచ్చే నెలల్లో స్పెషలిస్ట్ వైద్యులచే మెగా వైద్య క్యాంపు నిర్వహించి వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. సిబ్బంది ప్రతి 6 నెలలకు ఒకసారి తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. ఆరోగ్యవంత మైన సిబ్బందే సమర్థవంతమైన పరిపాలనకు బలమని తెలిపారు.

కార్యక్రమంలో ఎస్పి సంకీర్త్, అదనపు




కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టిజిఓ కార్యదర్శి సునీల్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ సంధాని, కార్యవర్గ సభ్యులు మదు సూదన్, బాబూరావు, కుమారస్వామి, ఫణి కుమార్, వెంకన్న, సంతోష్, శ్రీనివాస రావు, రాధిక, స్వాతి టీజీఓ ప్రతినిధులు, టీఎన్జీవో అధ్యక్షుడు బూరుగు రవి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ విముక్తా భారత్ ప్రచార రథం కార్యక్రమం

**జనగామ ఫిబ్రవరి27(డిడి9) వార్త**

జనగామబచ్చన్నపేట మండలంలో బాల్య వివాహాలను నిర్మూలించాలనే లక్ష్యంతో "బాల్య వివాహ విముక్తా భారత్ ప్రచార రథం" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు స్కోప్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా చేపట్టి మండలంలోని పలు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రచార రథం ద్వారా గ్రామాల వారీగా తిరుగుతూ బాల్య వివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలపై ప్రజలకు వివరణ ఇవ్వబడింది. బాల్య వివాహం చట్ట విరుద్ధమని, ఇది బాలికల విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు వివరించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల బోధన సిబ్బంది, భోదనేతర సిబ్బంది విద్యార్థులు, యువత, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం - 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం చేయడం నేరమని తెలియజేశారు. అనుమానాస్పద బాల్య వివాహాల సమాచారం సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్లైన్ 1098 కు అందించాలని సూచించారు.

గ్రామ స్థాయిలో ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించి, "బాల్య వివాహాలకు




నో చెప్పుదాం - బాలల భవిష్యత్తును కాపాడుదాం" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ, బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు లావణ్య , అశోక్ లు పిలుపునిచ్చారు.

బాల్య వివాహ విముక్తా భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# ఉపాధి బాటలో గిరిజన కిశోరాలు

- **శిక్షణను అందిపుచ్చుకుని జీవితంలో స్థిరపడాలి**
- **ఐటీడీఏ పీవో బి. రాహుల్ పిలుపు; 15 మందికి నియామక పత్రాల అందజేత**



**భద్రాచలం, ఫిబ్రవరి 27 (డిడి9 వార్త)**

నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులు కేవలం తమ గ్రామాలకు పరిమితం కాకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా బయట ప్రపంచంలో అడుగులు వేసి ఆర్థికంగా స్థిరపడాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీవో) బి. రాహుల్ సూచించారు. ఐటీడీఏ పరిధిలోని యువజన శిక్షణ కేంద్రం (వైటీసీ)లో 60 రోజుల పాటు 'డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్', 'డాటా ఎంట్రీ' కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం ఆయన తన ఛాంబర్‌లో సర్టిఫికెట్లు, నియామక పత్రాలను అందజేశారు.

రైతులకు డ్రోన్ సేవలపై అవగాహన కల్పించాలి

ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, రైతులు ఆధునిక పద్ధతుల వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. డ్రోన్ శిక్షణ పొందిన యువత.. సాగులో డ్రోన్ల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి, వారికి అండగా నిలవాలని కోరారు. క్షేత్రస్థాయిలో రైతులతో మమేకమై పనిచేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆకాంక్షించారు.

రూ. 15 వేల వేతనంతో ఉద్యోగ అవకాశాలు శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో 15 మంది యువతీ యువకులు ప్రముఖ సంస్థలైన ఆరాధ్య ప్రైవేట్ లిమిటెడ్ (భువనగిరి), ఎడిలిక్స్ (గుంటూరు), రైట్ ఇన్ఫర్మేషన్ (హైదరాబాద్) సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి ఉచిత వసతి, భోజన సౌకర్యాలతో పాటు నెలకు రూ. 15,000 వేతనం లభించనుంది. ఉద్యోగాలకు ఎంపికైన వారిని పీవో ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో గిరిజన యువత సొంతంగా చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకోవడానికి ఐటీడీఏ నుంచి పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాల్గొన్న అధికారులు ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, ఏడీఎంహెచ్‌వో సైదులు, ఏవో సున్నం రాంబాబు, జేడీఎం హరికృష్ణ, డేటా ప్రో మేనేజర్ గోపీనాథ్, ట్రైనర్లు సులోచన, అరుణ, మొబలైజర్ రాహుల్, సమ్మయ్య మరియు శిక్షణ పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి 'వసుధ' చేయూత

- **ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేత**
- **దాతలు ముందుకు రావాలని పిలుపు**



**భద్రాచలం, ఫిబ్రవరి 27 (డిడి9 వార్త)**

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న ఓ బాధితుడికి 'వసుధ ఫౌండేషన్' అండగా నిలిచింది. భద్రాచలం పట్టణానికి చెందిన లక్కోజు ప్రసాద్ ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తన రెండు కాళ్లను కోల్పోయారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు కుటుంబ సభ్యులెవరూ లేకపోవడంతో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది.

ఈ విషయాన్ని గుర్తించిన బాధితుడి మిత్రులు వసుధ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాసరాజును సంప్రదించగా, ఆయన తక్షణమే స్పందించారు. ఫౌండేషన్ తరపున మంజూరైన రూ. 7,000 ఆర్థిక సాయం చెక్కును శుక్రవారం భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా బాధితుడి మిత్రుడు రాజుకు అందజేశారు.

మానవత్వాన్ని చాటుకోవాలి: ఏఎస్పీ

ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సీఐ నాగరాజు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని చాటుతాయని కొనియాడారు. సాయం అందించిన వసుధ ఫౌండేషన్ ప్రతినిధులను వారు ప్రత్యేకంగా అభినందించారు.

దాతలకు విజ్ఞప్తి..

వసుధ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. చికిత్స ఖర్చులు భారీగా ఉండటంతో లక్కోజు ప్రసాద్‌కు మరిన్ని నిధులు అవసరమని పేర్కొన్నారు. దాతలు ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. సాయం చేయదలచిన వారు 9989549634 నంబర్‌కు ఫోన్ పే (PhonePe) ద్వారా నగదు పంపవచ్చని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం కన్నా మనిషి ప్రాణం ఎంతో విలువైనది

- **సమయస్ఫూర్తితో ప్రాణాలు కాపాడిన పస్రా ఎస్సై తాజొద్దీన్**

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 27 (డి డి 9 వార్త)**

ప్రమాదం కన్నా మనిషి ప్రాణం ఎంతో విలువైనది,తీవ్ర గాయాలతో లారీ ప్రమాదంలో క్యాబిన్లో ఇరుక్కున్న డ్రైవర్‌ను సాహసోపేతంగా సమయస్ఫూర్తితో ప్రాణాలు కాపాడిన పస్రా ఎస్సై తాజొద్దీన్, వివరాల్లోకి వెళితే,గురువారం రాత్రి సుమారు, పది గంటల సమయంలో పసర పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటగడ్డ క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఇసుక లారీని వెనుక నుండి అధిక వేగంతో వచ్చిన మరో ఇసుక లారీ ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. ఈ ఢీకొట్టిన ప్రభావంతో లారీ క్యాబిన్ పూర్తిగా నుజ్జునుజ్జయింది.

లారీ డ్రైవర్ రాజేష్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో విలవిలలాడుతున్నాడు. సమాచారం అందుకున్న వెంటనే పసర ఎస్సై తాజుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

ప్రమాద తీవ్రతను గమనించిన ఎస్సై వెంటనే జేసీబి యంత్రాన్ని రప్పించి, పూర్తిగా దెబ్బతిన్న క్యాబిన్‌ను కట్ చేయించి, లోపల ఇరుక్కున్న రాజేష్‌ను సాహసోపేతంగా బయటికి తీసుకొచ్చారు. డ్రైవర్ కాలు తీవ్రంగా నుజ్జునుజ్జయినప్పటికీ, సమయానికి స్పందించి రక్షించడంతో అతని ప్రాణాలు నిలబెట్టగలిగారు.



అనంతరం అంబులెన్స్‌ను రప్పించి, గాయపడిన రాజేష్‌ను వెంటనే ములుగు ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ఎస్సై తాజుద్దీన్ తో పాటు ప్రొబెషనరీ ఎస్సైలు ఆంజనేయులు, సతీష్ మరియు పోలీస్ సిబ్బంది రక్షణ చర్యల్లో పాల్గొన్నారు.

"ప్రమాదం కన్నా మనిషి ప్రాణం ఎంతో విలువైనది" అనే భావనతో చాకచక్యంగా వ్యవహరించి ఒక ప్రాణాన్ని కాపాడిన ఎస్సై తాజొద్దీన్ పై మండల ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. పోలీసుల సమయస్ఫూర్తి, మానవత్వం మరోసారి వెలుగులోకి వచ్చింది.

## మెప్మా అధికారుల తీరుపై ఆర్పీ (RESOURS PERSON)ల ఆగ్రహం

**మణుగూరు. ఫిబ్రవరి 27 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో మెప్మా అధికారుల వైఖరిపై ఆర్పీ (RESOURS PERSON)లు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో తమపై అసభ్య పదజాలంతో దూషిస్తూ మహిళా సిబ్బందిని అవమానిస్తున్నారని వారు ఆరోపించారు.బాధ్యులైన అధికారులపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధికారులు తమ తీరు మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మెప్మా విభాగానికి చెందిన ఓ అధికారి తీరుపై ఆర్పీలు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. సదరు అధికారి తమపై అకారణంగా దౌర్జన్యం చేస్తున్నారని, విధుల్లో తీవ్రమైన మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాధ్యతలు నిర్వర్తిస్తున్నా కనీస గౌరవం లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని చర్యలు తీసుకోవాలని కోరారు.

## వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రవేశపెట్టిన అనాథ వితంతువులు

- **ఒంటరి మహిళల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం**

జనగామ ఫిబ్రవరి 27(డిడి 9 వార్త ) బ్యూరో

గత పార్లమెంట్ సమావేశాల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య ప్రవేశపెట్టిన అనాథ వితంతువులు, ఒంటరి మహిళల (రక్షణ, పునరావాసం, సంక్షేమం) బిల్లు - 2025" కు రాష్ట్రపతి ఆమోదం లభించింది. ఈ బిల్లు అంశంపై భారత రాష్ట్రపతి గారు పూర్తి సమాచారం పొందిన అనంతరం, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 117(3) ప్రకారం లోక్‌సభలో ఈ బిల్లును పరిశీలించేందుకు సిఫార్సు చేసినట్లు లోక్‌సభ సెక్రటేరియట్ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి గారు లోక్‌సభ ప్రధాన కార్యదర్శికి పంపిన లేఖ ద్వారా తెలియజేశారు.

గతేడాది డిసెంబర్ 6న పార్లమెంట్‌లో మహిళల సంక్షేమం, గౌరవం, భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో రెండు ప్రైవేట్ మెంబర్స్ బిల్లులను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఆ ఘనత సాధించిన తొలి మహిళా ఎంపీగా డా.కడియం కావ్య గుర్తింపు పొందారు. తాను ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించడం పట్ల వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య హర్షం వ్యక్తం చేస్తూ, అనాథ వితంతువులు, ఒంటరి మహిళల రక్షణ, పునరావాసం, సంక్షేమం కోసం ఈ బిల్లు కీలకంగా మారుతుందని స్పష్టం చేశారు.

ఈ బిల్లు కేవలం చట్టపరమైన ఆమోదంతోనే ఆగిపోకుండా, కార్యరూపం దాల్చి, అనాథ వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రత్యక్షంగా హక్కులు, భద్రత, సంక్షేమ ఫలాలు అందే వరకూ తాను నిరంతర పోరాటం చేస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.





# నలుగురు పేకాటరాయులు అరెస్ట్

- జూద క్రీడలపై కఠిన చర్యలు తప్పవు
- ఎస్సై పొదిలి వెంకన్న

**బోనకల్,ఫిబ్రవరి 27,(డీడీ9 వార్త):**

మండలం రావినూతల గ్రామ శివారులో మూడావత్ సైదా నాయక్ సుబాబుల్ తోటలో పేకాట ఆడుతున్న మల్లబోయిన రాజేందర్ భూక్య గోపి,లావూరి నాగేశ్వరరావు ,లావూరి శివ నలుగురు వ్యక్తులపై శుక్రవారం కేసు నమోదు అరెస్టు చేసినట్లు ఎస్ఐ పొదిలి వెంకన్న తెలిపారు.బోనకల్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి, నిందితుల నుండి రూ.2600 రూపాయలు,మూడు మోటార్ సైకిల్ రెండు సెట్ల పేక ముక్కలు సీజ్ చేసినట్లు తెలిపారు.పేకాట గానీ కోడిపందాలు గానీ మండలంలో ఎక్కడ జరిగిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరికైనా తెలిస్తే సమాచారం అందజేయాల న్నారు.మండలంలో జూద క్రీడలపై కఠినంగా వ్యవహరిస్తామని,నిరంత రం నిఘా కొనసాగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.



# పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**మణుగూరు. ఫిబ్రవరి 27 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలం, పీవీ కాలనీ కమ్యూని టీ హాల్‌లో నిర్వహించిన సిద్దార్థ - సంధ్య దంపతుల కుమారుడు చిన్నారి సుహాన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పా ల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం బాలుడు ఆయురారోగ్యాలతో, వి ద్యాభివృద్ధితో ఎదిగి తల్లిదండ్రులకు గర్వకారణంగా మారాలని ఆకాం క్షించారు. కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి కుటుంబ వేడుకలు ఆనందాన్ని పంచుతూ బంధాలను మరింత బల పరుస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షులు పిరినాకి నవీన్, కూనవరం ఉప సర్పంచ్ కోటం మనోజ్ కుమార్, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ ,వార్డు సభ్యులు బర్ల శ్వేతన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి,హరి శంకర్, బల్లెం సురేష్, ఉపేందర్,ఎనిక బాలు, కరుణ్ రెడ్డి,మరియు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

# రైతన్న కన్నీటి సొమ్ము ఏమైంది,,,?!!

- ఆరుగాలం కష్టపడిన పంట నేలపాలైదని రైతులు,,
- అకాలవర్షం కురిసి పంట నునాశనం చేసెను,,
- వడగండ్లవర్షం అతలాకుతలా నికి ఆగమాయె,,,
- పంటనష్టం చెల్లిస్తామన్న సి ఎం హామి ఏది?
- ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ద్వజం,,



**ఏటూరునాగారం క్రైం డిడి 9 వార్త ఫిబ్రవరి 27**

గత ఏడాది అకాల వడగళ్ల వానకు సర్వం కోల్పోయి కన్నీరు మున్నీరవు తున్న రైతన్నల నష్టపరిహారం నిధులు ఏమయ్యాయి? ఆ నిధులను ఏ విధంగా ఆపారు? ఎక్కడ దాచారు? దీనిపై ప్రభు త్వం తక్షణమే సమాధానం చెప్పాలి" అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమ ర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు.లక్ష్మణ్ బాబు సూటి ప్రశ్నలు ఆ డబ్బులు ఎటు పోయాయి?: వడగళ్ల వాన వల్ల పంటలు నాశనమై రైతులు వీధిన పడితే, ఆదుకో వాల్సిన ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. నిధులు విడుదలయ్యాయని, చెక్కుల రూపంలో ఇస్తామని ఆర్భాటంగా ప్రకటిం చి నేటికి ఏడాది గడుస్తున్నా.. ఆ డబ్బులు ఏమైపోయాయో ఎందుకు చెప్పడం లేదు? రైతన్న కన్నీటి సొమ్ముతో ఆడుకుంటారా? ఆకాశం నుంచి పడ్డ వడగళ్లు రైతన్న నోటికాడి కూడును లాక్కుంటే, ఇప్పుడు ప్రభుత్వం వారు ప్రకటించిన పరిహారాన్ని ఆపి రైతుల పొట్ట కొడుతోంది. రైతు కన్నీరు పెడితే రాజ్యం చల్లగా ఉండదన్నారు

**మంత్రి సీతక్క కలెక్టర్ సమా దానం చెప్పాలి,,,!!**

జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి జిల్లా పరిపాలన అధికారిగా కలెక్టర్ రైతులకు సమాదానం చెప్పాలన్నారు, ఆ నిధులు ఏ కారణంతో ఆగిపోయాయో, ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయో స్పష్టమైన సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు

రైతు సోదరులారా.. గళం విప్పండని పిలులునిచ్చారు రైతన్నలారా, ఇది మన హక్కు.. ఎవరి భిక్ష కాదు. మన కళ్ల ముందే పంట నాశనమైతే ఆదుకుంటామని చెప్పి ఇప్పుడు మొహం చాటేస్తున్నారు. మన కన్నీటి సొమ్మును ఆపే హక్కు ఎవరికీ లేదు. మనకు రావలసిన పరిహారం మన చేతికి అందే వరకు ఈ పోరాటం ఆగద న్నారు

**ప్రభుత్వం ప్రకటించిన నష్టప రిహారం పై ప్రకటించాలి,,,!!**

తక్షణమే వివరణ ఇవ్వాలి. విడుదలైన నిధులు ఎక్కడ ఆగిపోయాయో వివరాలు బయటపెట్టలన్నారు వెంటనే ఆ చెక్కుల ను రైతులకు పంపిణీ చేయాలన్నారు లేని పక్షంలో ములుగు జిల్లా రైతాంగంతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని, హెచ్చ రించారు రైతులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని కా కులమర్రి లక్ష్మణ్ బాబు హెచ్చరించారు. తమదిరైతుల ప్రభుత్వమని చెబుతున్న కాంగ్రేసు ప్రభుత్వం చేతలు ఏమాయినా యని ఎద్దేవచేశారు,,రైతులు కళలు కన్నది కె సి ఆర్ నెరవేర్చినారని తెలిపారు రైతుల ఇండ్లలో ప్రతీనెల ఏదొక విధంగా డబ్బులు అందేవిధంగా ఆదుకునేదన్నారు ఇప్పడైతె ఏవిధమైనది లేదని రైతులు చేతులు సో మ్ములేకుండా చేశారని రైతులు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు,మంగపేట మల్లూరు, బోరునర్సాపురం తదితర గ్రామాలలోవడ గండ్ల వర్షంకురిసింది పంటచేతికొచ్చెసమ యానికి నేలకూలింది,,ఏటూరునాగారం ఏరియలో వేలాది ఎకరాలు నష్టపోయరు ఇప్పటి వరకు రైతులకు ఏవిధమైన పరిస్కా రం లేదు కనీసం తహశీల్దారు,,ఎంపిడి ఓ ,,వ్యవసాయ అధికారులు కూడ పంటలను చూడకపోవడం లో అంతర్యం ఏమిటి? అనిప్రశ్నించారు,

# ఆ కార్యాలయంలో ఆ అధికారి స్టైలే వేరు

- తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూన్న ఉపేందర్ ఇష్టారాజ్యం
- ఎప్పుడు వస్తాడో తెలీదు... ఎప్పుడు వెళ్తాడో తెలీదు
- 11 గంటల అవుతున్న విధులకు హాజరుకాని సీనియర్ అసిస్టెంట్ ఉపేందర్




**బోనకల్,ఫిబ్రవరి 27,(డీడీ9 వార్త):**

మండల తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది హాజరు పై మండల ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండల తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బి.ఉపేందర్ ఉదయం 11:00 గంటలు అవుతున్న కార్యాలయానికి హాజరు కావడం లేదని పనులపై వచ్చిన మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల ఆరోపణల ప్ర కారం,ఆయన సమయానికి విధులకు హాజరు కాకపోవడం వల్ల పరిపాలనా సేవల కోసం వచ్చే ప్రజలు గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని తెలిపారు.దీనివల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు.అలాగే,ఉపేందర్ మండ లం,స్వగ్రామం ముష్టికుంట్ల గ్రామం కావడం విశేషం,ఇదే మండల పరిధిలో ఉండటంతో సమయపాలనలో నిర్లక్ష్యం జరుగుతోందని కొంతమంది మండల వాసులు ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై సంబంధిత ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను పరిశీలిం చి,అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రభు త్వ కార్యాలయాలలో సమయపాలన, బాధ్యతాయుత సేవలు అందించేలా చూడాలని మండల ప్రజలు కోరుకుం టున్నారు,

**ఇన్చార్జి తాసిల్దార్ సుధీర్ కుమార్ వివరణ:**

ఉపేందర్ విధుల పట్ల సమయపాలన పాటించకపోవడం విషయమై ఇంచార్జ్ ఎమ్మార్వో సుధీర్ కుమార్ నీ వివరణ కోరగా తాను శుక్రవారం విధుల్లో లేనని,అంతకుముందు రోజు తనకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని తగు చర్యలు నిమిత్తం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేశారు.

# ఆయిల్ పామ్ పంట సాగుతో లాభదాయకం

- జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి మధుసూదన్



**బోనకల్,ఫిబ్రవరి 26,(డీడీ9 వార్త):** మండలం గోవిందాపురం నారాయణ పురం గ్రామంలో ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యత,సాగు పద్ధతులు ,అధిక దిగుబడులు సాధించే విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించబడింది.

కార్యక్రమానికి అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త శ్రీనివాస్,జిల్లా ఉద్యాన శాఖ పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్ రావు, గోవిందాపురం సర్పంచ్ మందా కరుణ, పట్టు పరిశ్రమ ముత్యాలు,సహాయ వ్యవసాయ సంచలకుల శ్రీ విజయ చంద్ర, మధిర ఉద్యాన అధికారి విష్ణు,ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ నవ్య,వెన్నెల,ముఖ్య అతిథిగా నెటఫిమ్ డ్రిప్ అగ్రోనమిస్ట్ సుబ్బారావు,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంటలో అనుసరించాల్సిన శాస్త్రీయ సాగు విధానాలపై వివరించారు. ముఖ్యంగా ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ మరియు గెలల కోత సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై రైతులకు సాంకేతిక సూచనలు అందించారు.

జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్ రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నదని, రాబోయే 30-40 సంవత్సరాలపాటు ఈ పంటకు స్థిరమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులు ఆయిల్ పామ్ సాగుతో పాటు కూరగాయ పంటలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఆయిల్ పామ్, కూరగాయ మరియు సెరికల్చర్ పంటల సాగు ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని రైతులకు సూచించారు.

ముఖ్య అతిథిగా నెటఫిమ్ డ్రిప్ అగ్రోనమిస్ట్ సుబ్బారావు మాట్లాడుతూ డ్రిప్ వలన కలుగు లాభాలు, డ్రిప్ ద్వారా మొక్కలకు నీరు తోపాటు ఎరువులు ఏ విధంగా పంపించాలి, అలాగే డ్రిప్ నిర్వహణ ఏ విధంగా చూసుకోవాలి, అలాగే మొక్కలకు ఎరువులు మరియు పాటించవలసిన యాజమాన్యం పద్ధతులపై సలహాలు సూచనలు రైతులకు వివరించారు.

ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి పెరిగినట్లు అధికారులు తెలిపారు.



# విద్యార్థులకు వీడ్కోలు

**ఆదిలాబాద్ జిల్లా బోథ్ : (డిడి 9 వార్త )**

బోథ్ మోడల్ స్కూల్ లో ఘనంగా కొనసాగిన 10వ తరగతి వీడ్కోలు సమావేశం. తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని అలాగే విద్యార్థులకు వార్షిక పరీక్షలు మేలుకువలను నేర్పించి వారు బాగా చదివి ఉన్నత స్థానంలో ఉండి తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని చెప్పడం జరిగినది.ఈ సమావేశంలో పాఠశాల విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి కేవలం ఎంపీసీ, బైపిసి గ్రూపులే కాకుండా వృత్తి విద్యా నైపుణ్య కోర్సులు కూడా చదువుకుంటే భవిష్యత్తులో రాణించే అవకాశం ఉంటుందని సూచించారు. రాబోయే కాలంలో ఏఐ టెక్నాలజీతో విద్యార్థులకు బోధించడం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదవ తరగతి ఫలితాల్లో మంచి సాధించాలని గ్రామానికి, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. . పాఠశాలలో వివిధ తరగతుల వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు పాల్గొన్నారు

# మంగపేట మండలంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ విద్యావాహిని సంస్థ అవగాహన సదస్సు

**మంగపేట, ఫిబ్రవరి 27డీడీ 9 వార్త**

మంగపేట మండలంలోని రాజుపేట మరియు తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్ దిశను స్పష్టంగా చూపించేలా విద్యా అవకాశాలు మరియు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని VidhyaVahini సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.

సంస్థ ఫౌండర్లు అశోక్ బూర, నర్సింగరావు గాందెర్ల విద్యార్థులకు ఉన్నత విద్యలో అందుబాటులో ఉన్న కోర్సులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు, వివిధ స్కాలర్‌షిప్‌లు మరియు ఆర్థిక సహాయ పథకాలపై విస్తృతంగా వివరించారు. అలాగే స్టార్టప్‌లు, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, గ్రామీణ విద్యార్థులకు ప్రత్యేకంగా ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు.

సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ—గత 15 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత విద్య మరియు ఉద్యోగ అవకాశాల లోటును తగ్గించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మన ప్రాంతం నుంచి ఉన్నత విద్య మరియు ఉపాధి శాతం పెరగాలంటే విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), టెక్నాలజీ రంగంలో జరుగుతున్న మార్పులు, భవిష్యత్తులో అవసరమయ్యే నైపుణ్యాలు మరియు AI ఆధారిత కొత్త కెరీర్ మార్గాలపై కూడా విద్యార్థులకు వివరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సదస్సు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామీణ విద్యార్థులకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్ లక్ష్యాలను చేరుకోవడంలో దోహదపడతాయని తెలిపారు.

మరిన్ని వివరాల కోసం సంస్థను సంప్రదించవచ్చని నిర్వాహకులు సూచించారు.




# సరస్వతి శిశుమందిర్లో "ఖాకీ కిడ్స్ "అవగాహన కార్యక్రమం.

**బజార్హత్నూర్, ఫిబ్రవరి 27 (డిడి9న్యూస్ ):-**

సరస్వతి శిశుమందిర్ ప్రాథమిక పాఠశాల బజార్హత్నూర్లో శుక్రవారం రోజు "ఖాకి కిడ్స్" అవగాహనా కార్యక్రమం ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో విద్యార్థులకు ఒక కార్యక్రమం ఏర్పాటు చేశారు."ఖాకి కిడ్స్" కార్యక్రమం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఓర్నీవెంకటరమణ అధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ విష్ణు పాల్గొని చిన్నారులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత, సైబర్నేరా లపై అవగాహన కల్గించారు. అపరి చితులతో వ్యవహరించేవిధానం, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విపులంగా వివరించారు.పిల్లలు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాలు పాటించడం,మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమన్నారు. తెలియని లింక్‌లపై క్లిక్ చేయకూడదని, ఆన్‌లైన్ మోసాల నుంచి ఎలా రక్షించు కోవాలో సులభంగా అర్థమయ్యేలావివరించారు.అనుమానాస్పద వ్యక్తులు తటస్త పడితే వెంటనే తల్లిదండ్రులకు లేదాఉపాధ్యాయులకుతెలియజేయాలనిసూచించారు. విద్యార్థులతో ప్రత్యక్షసంభాషణ, ప్రశ్నోత్తరాల ద్వారా కార్యక్రమాన్ని ఆసక్తికరంగా కొనసాగింది.పోలీస్ అంటే భయపడాల్సిన అవసరం లేదని, పోలీసులు ప్రజల రక్షణ కోసమే పనిచేస్తారని అన్నారు.





## అదనపు తరగతి గదులు భూమి పూజ

- గ్రామంలో గుడితో పాటు బడి కూడా అవసరం
- కింద తడకలు, పైన రేకులు ఉన్న రూములలో చదువుకున్నాం
- ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఆదిలాబాద్ జిల్లా : (డిడి 9 వార్త )**

సోనాల మండల కేంద్రంలోని జెపిఎస్ ఎస్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం మరియు రూ. 21 లక్షలతో సైన్స్ ల్యాబ్ నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిలాబాద్ ఎంపి గోడం నగేష్ మరియు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై తరగతి గదులను ప్రారంభించి సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో గుడితో పాటు బడి కచ్చితంగా అవసరమని, తాను చదువుకునే రోజుల్లో కింద తడకలు పైన రేకులు ఉండేవని కానీ ఇప్పుడు ప్రభుత్వాలు మంచి సౌకర్యాలు కల్పించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బిందుజా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## శిక్షణ తరవాత ధ్రువీకరణ పత్రాల అందజేత

**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 27 (డిడి9న్యూస్ ):-**

ఉప సర్పంచ్, వార్డు సభ్యుల కు బజార్ హత్నూర్ మండ లంలోని రైతు వేదికలో 2 వ విడత శిక్షణ ఇచ్చారు. 122 మందికి 5 రోజులు శిక్షణ ఇచ్చి ముగింపు రోజు అయిన శుక్రవారం రోజు శిక్షణ తీసు కున్న వారికి ధ్రువీకరణ పత్రము లను కూడా పంపిణి చేశారు.ఈ సందర్భం

గా ఎంపీడీఓ శ్రీనివాస్ ఎంపీవో మహేందర్ రెడ్డిలు మాట్లాడుతు గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ఎంతో అవసరం అని ప్రతీ విషయం లో సభ్యులు, సర్పం

చ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దల సహాయ సహకారంలతో ముందుకు పోవా లని ఈ సంద ర్భంగా సూచించారు. సమస్యలున్న పక్షంలో ప్రభుత్వం ధ్రుష్టికి తీసు కెళ్లి సమస్యలకు పరి ష్కారంలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు, అధికారులు, బోధకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదగాలి

- సాలూర జడ్పీ పాఠశాలలో ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**బోధన్, నిజామాబాద్ జిల్లా 27ఫిబ్రవరి( డీడీ9 వార్త):**

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సాలూర మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజీ మంజుష పిలుపునిచ్చారు. సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం వైభవంగా జరిగింది. తొమ్మిదో తరగతి విద్యార్థులు తమ సీనియర్లకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా ఎంఈఓ రాజీ మంజుష మాట్లాడుతూ.. విద్యార్థి దశ అనేది జీవితానికి పునాది వంటిదని, ఈ సమయంలో మంచి అలవాట్లు, క్రమశిక్షణ కలిగి ఉంటేనే సమాజంలో గౌరవప్రదమైన స్థానానికి చేరుకుంటారని పేర్కొన్నారు.రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులందరూ శ్రమించి చదివి వంద శాతం ఫలితాలతో పాఠశాల పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థుల గ్రూప్ కమిటీ లీడర్లకు లీడర్ బ్యాడ్జీలు అలంకరించి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, యోగా ప్రదర్శనలు ఆహుతులను కట్టిపడేశాయి. ఈ వేడుకలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, శోభారాణి, సుధారాణి, విజయలక్ష్మి, జ్యోత్స్న, అరుణ్ కుమార్, లక్ష్మీ, అబ్బయ్య, స్వామి కాముని, సంగీతరావు, రుద్ర సంతోష్ యాదవ్, విఠల్ కాంబ్లే, గందం సాయిలు, దండు రాజ్ కుమార్, రవి, వనజ, స్వర్ణ పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఉపాధ్యాయులు శశికళ, ఆశ, అపర్ణ, శౌరి రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.



# యూరియా కోసం అన్నదాతల ఆగ్రహం.. గిడ్డంగికి తాళం

**బోధన్, నిజామాబాద్ జిల్లా 27ఫిబ్రవరి( డీడీ9 వార్త):**



పంటలకు ఎరువులు వేయాల్సిన కీలక సమయంలో యూరియా కొరత ఏర్పడటంతో ఎడపల్లి మండలంలోని జానకంపేట రైతులు ఆందోళనకు దిగారు. యూరియా సరఫరాలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ శుక్రవారం వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అధికారుల తీరుపై మండిపడుతూ ఎరువుల గిడ్డంగికి తాళం వేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆన్‌లైన్ బుకింగ్ విధానం తమకు శాపంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటల్ విధానంపై అవగాహన లేని చిన్నకారు రైతులు ఎరువులు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఉన్న ప్రత్యక్ష పంపిణీ విధానాన్నే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జానకంపేట పరిధిలో సుమారు 800 ఎకరాల సాగు భూమి ఉండగా, ఇతర గ్రామాలను ఇక్కడకు అటాచ్ చేయడం వల్ల స్థానిక రైతులకు యూరియా అందడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశకు చేరుకుందని, ఈ సమయంలో యూరియా వేయకపోతే దిగుబడి గణనీయంగా తగ్గిపోయి ఆర్థికంగా నష్టపోతామని రైతులు వాపోయారు. గ్రామ అవసరాలను పట్టించుకోకుండా ఇతర ప్రాంతాల వారికి కేటాయింపులు చేయడం తగదని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని బట్టి ఎరువుల పంపిణీ జరగాలని సూచించారు. రైతుల నిరసన సమాచారం అందుకున్న వ్యవసాయ అధికారి సిద్ధి రామేశ్వర్ అక్కడికి చేరుకుని రైతులతో చర్చించారు. యూరియా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా పంపిణీ చేస్తామని, తక్షణమే అవసరమైన స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో రైతులు తమ ఆందోళనను విరమించారు.

# డ్రైవర్ల చూపు మెరుగైతేనే ప్రమాదాలకు చెక్ : సీపీ సాయి చైతన్య

- - నిజామాబాద్‌లో ఘనంగా అరైవ్ అలైవ్ రెండో దశ ప్రారంభం
- - డ్రైవర్లకు ఉచిత కంటి, వినికిడి పరీక్షలు.. కళ్లజోళ్ల పంపిణీ

**నిజామాబాద్ జిల్లా 27ఫిబ్రవరి( డీడీ9 వార్త):**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ చేపట్టిన అరైవ్ అలైవ్ - 2026 కార్యక్రమం రెండో దశ శుక్రవారం నగరంలో ఉత్సాహంగా ప్రారంభమైంది. స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి మరియు వినికిడి పరీక్షల శిబిరాన్ని జిల్లా పోలీస్ కమిషనర పి.సాయి చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... వాహనం నడిపే డ్రైవర్ల చూపు లేదా వినికిడిలో లోపాలు ఉండటం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైవర్లు ఎప్పటికప్పుడు తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లపైనే ఉందని, క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ ద్వారానే ప్రమాదాలను అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు.



శిబిరంలో భారీ వాహన, ఆటో, అంబులెన్స్ డ్రైవర్లకు వైద్యులు సమగ్రంగా పరీక్షలు నిర్వహించారు. దృష్టి లోపం ఉన్నవారిని గుర్తించి వారికి ఉచితంగా కళ్లజోళ్లు, డ్రాప్స్ మందులను పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్సగా సి.పి.ఆర ఎలా చేయాలో వైద్య నిపుణులు ప్రత్యక్షంగా డ్రైవర్లకు ట్రైనింగ్ ఇచ్చారు. అతి వేగం, లేన్ క్రమశిక్షణ పాటించకపోవడం, అలసటతో వాహనాలు నడపడం ప్రాణాంతకమని సీపీ వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు బస్వారెడ్డి, రామ్ చంద్ర రావు, ఏసీపీలు ప్రకాష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, రాజశేఖర్, మస్తాన్ అలీ, ఐరాడ్ మేనేజర్ వర్షా నిహాంత్, ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ విశాల్, హరీష్ స్వామి, లయన్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దీప్తి, అలేఖ్య, వైశాలి, వినోద్ కుమార్లో, లీస్ సిబ్బంది పాల్గొన్నారు.